శ్రీయుత గౌరవనీయులైన **CGM - RAC,** తేది :25-01-2022

**TS NPDCL, తెలంగాణ రాష్ట్రం, హనుమకొండ గారికి... నమస్కారములతో...**

ఆర్యా!

**విషయము :** డిస్ట్రిబ్యూషన్ మరియు రిటేల్ సప్లయి చేస్తున్న కంపెనీల టారిఫ్ ప్రతిపాదన, ఇతర విషయాలపైన అభ్యంతరములు మరియు సలహా గురించి...

**సందర్భము :** 1. గౌరవనీయ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి తేది 29-12-2021 బహిరంగ ప్రకటన సందర్భముగా

TSERC HYDERABAD INWARD 25 JAN 2022 No. Sign

2. తమరు నిర్వహించే డిస్కమ్‌ల బహిరంగ విచారణలో నాకు వ్యక్తిగతముగా మాట్లాడడానికై 3 నిమిషాల సమయం ఇవ్వగలరని ప్రార్థన.

× × ×

సమస్య – సలహా : సహేతుకమైన పెంపుదలను మేము ఆహ్వానిస్తూనే... కొన్ని సవరణలను కోరుతూ....

1. సమర్పణ భావంతో, నీతి, నిజాయితీతో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి అవార్డు / రివార్డులు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఇస్తే వాటి వివరాలు తెలుపగలరు. (ఉదా. TEXMO మోటార్ల కంపెనీ వారి ఉద్యోగస్తులు వారి డీలర్ల వద్ద, డిస్ట్రిబ్యూటర్‌ల వద్ద టీ కూడా తాగరు. గుట్కా, పాన్‌పరాగ్ లాంటి జోలికి వెళ్లరు). దురలవాట్లు లేని, కష్టపడి పనిచేసే ఉద్యోగస్తులకు మేము కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, వారిని ఆదరించి, అభినందించి, సన్మానించాలని కోరుతున్నాం.

2. NPDCL వారు విద్యుత్ ప్రమాదాలకు గురయి మరణించిన కారణాలు సవివరంగా తెలిపారు. ప్రమాదానికి సరియైన కారణం గుర్తించినట్లయితే ప్రమాదాలను నివారించడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయిన సందర్భాలలో డిస్కమ్ సొంత వాహనాలలో రవాణా చేసిన వాటి సంఖ్య కూడా ఇచ్చారు. పై వివరాలు ఇచ్చినందుకు సి.ఎం.డి. గారితో పాటుగా, ఇతర అధికారులు, సిబ్బంది అందరికీ మా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం.

3. వ్యవసాయ సర్వీసు కనెక్షన్‌లు కొరకు దరఖాస్తు పెట్టుకున్న రైతులచే ట్రాన్స్‌ఫార్మర్ (DTR)కు గద్దె కట్టించడం పోల్స్ ట్రాన్స్‌పోర్ట్ చేయడం జరుగుతుంది. అనుభవరాహిత్యముతో పోల్స్ రవాణా చేస్తున్న సందర్భంగా కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం, గిద్దె గ్రామంలో ఇద్దరు రైతులు మరణించడం జరిగింది. గతంలో సిద్దిపేట మరియు వరంగల్ జిల్లాల్లోనూ జరిగింది. అనుభవం లేని రైతులచే పోల్స్ రవాణా చేయించడం, పోల్స్ ఎత్తించడం ప్రమాదకరం. ఇప్పటి వరకు ఇటువంటి సంఘటనలు ఎన్ని జరిగాయి? డిస్కమ్ చేయాల్సిన పని రైతులచే చేయించి వారిని ప్రమాదానికి గురిచేసి చంపిన అధికారులపై తీసుకున్న చర్యలేమిటి? భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూడవలెను.

4. వ్యవసాయ వినియోగదారునికి క్రొత్త Connection ఇచ్చిన సందర్భాలలో ఉన్న శాంక్షన్‌లో ఉన్న మెటీరియల్‌కు, వాడిన మెటీరియల్ తేడాలు ఉంటున్నవి. కొన్ని సామానులు, వినియోగ దారులచే కొనిపిస్తున్నారు. దీనిపై పారదర్శకత అవసరం. వాడిన మెటీరియల్, శాంక్షన్ అయిన మెటీరియల్ List వినియోగదారునికి ఒక కాపీ ఇచ్చి సంతకం తీసుకోవాలి. Periodical గా మెటీరియల్ వినియోగంపై 3rd పార్టీ ఎంక్వైరీ జరిపించాలి.

5. Regulation 4 of 2013 ప్రకారంగా DTR నిర్మాణ ఖర్చు Discom బాధ్యత అని ఉంది. వాస్తవంగా క్షేత్రస్థాయిలో Agricultural వినియోగదారుల అంచనా (Estimate) లో కలిపి ORC చెల్లించమని అంటున్నారు. Regulation 4 of 2013 అమలు చేయడం లేదు. కారణం తెలుపగలరు.

6. Cat-V Agiculture కు సంబంధించిన 2020-21 సం॥ను మరియు 2021-22 సం॥ ఇప్పటి వరకు గడిచిన కాలానికి సంబంధించిన ORC Circle wise వసూలు అయిన మొత్తం ఎంత?

పేజీ తరువాయి 2....

7. 2020–21 మరియు 2021–22 సం॥లకు సంబంధించి Discom వారీగా వ్యవసాయ విద్యుత్ వినియోగము మిలియన్ యూనిట్స్ (MU) లలో ఎంత? అట్టి వినియోగానికి క్రాస్‌సబ్సిడీ పోనూ ఏ టారీఫ్ ప్రకారంగా బిల్లు చేస్తున్నారు? దానిని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. Agricultural Category క్రింద (గృహ, గృహేతర సబ్సిడీలు పోనూ) ఇప్పటి వరకు చెల్లించిన మొత్తం ఎంత? ఇంకా ఎంత బాకీ ఉన్నది ఎంత?

8. కోర్టుల్లో PPA లకు సంబంధించిన కేసులు ఎన్ని ఉన్నాయి? Discom లెక్క ప్రకారం అదనపు (Excess) పేమెంట్ ఇచ్చినది ఎంత? వాటి స్థితి ఏమిటి? వాటికి సంబంధించిన వరకు న్యాయవాదులకు (Advocate లకు) ఇప్పటి వరకు చెల్లించిన ఫీజు ఎంత? అట్టి కేసుల్లో Involve అయిన మొత్తం డబ్బు ఎంత? తప్పు జరిగినది అనుకొని, కోర్టుకు వెళ్లిన (Discom / Supplier) సందర్భాలకు సంబంధించిన దానిలో Internal Audit లో తేలినది ఏమిటి? బాధ్యులపై చర్యలు ఏమైనా తీసుకున్నారా? వివరాలు తెలుపగలరు. రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ వారికి తగిన విచారణ కొరకు పంపించారా? తెలియజేయగలరు.

9. 6 నెలలు పైగా రూ. 50,000/– పైగా బిల్లు చెల్లించని ప్రభుత్వ, ప్రభుత్వేతర వర్గాల (జాబితా) List లు పెట్టినారు. చిన్న పరిశ్రమలు, చేతివృత్తుల వారిని మినహాయించి, మిగతా వారి బాకీ వసూళ్లకు మీరు చేస్తున్న ప్రయత్నం ఏమిటి? ఫార్మాట్–9, (ఎ), (బి) అంకెలను పదాలలో తెలపగలరు. ఉదా : 1535008944.52 రూ.లు లక్షలలో. ఒక నెల విద్యుత్ బిల్ చెల్లించని కారణంగా Due date అయిన మరుసటి రోజున కట్ చేయకూడదు. వినియోగదారుడు వారి వెనుక ముందు తరాలు కూడా వినియోగదారులే. అతను డిస్కమ్ నుండి విడిపోడు. కష్టం వచ్చిన సందర్భాల్లో డిస్కమ్ వారు వినియోగ దారునికి మరికొంత వెసులుబాటు ఇవ్వాలి.

10. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయినప్పుడు గ్రామీణ కన్స్యూమర్స్‌ను రిపేర్ సెంటర్‌లకు తీసుకు వస్తే గతంలో రవాణా ఛార్జీలు చెల్లిస్తాం అని తెలిపినారు. ఎన్నింటికి చెల్లించారు? Circle wise వివరాలు ఇవ్వగలరు.

11. CGRF విచారణలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, క్షేత్రస్థాయిలో జరిపించాలి. అసలు CGRF అని ఫోరం ఉన్నదని మెజారిటీ వినియోగదారులకు తెలియదు. ఫోరం గురించి పలు విధాలుగా ప్రచారం చేయాలి. అన్ని Discom ఆఫీసులలో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేయాలి. కొన్ని ఫోరమ్‌లలో 4th Member కు సరియైన గౌరవ స్థానం ఇవ్వడం లదు. TS NPDCL, నిజామాబాద్ ఫోరం సమర్థవంతంగా నెలకు 8 సార్లు విచారణ జరుపుతున్నారు. ఇది అభినందనీయం. హైకోర్టు కూడా కొన్ని రోజులు ప్రత్యక్ష విచారణ జరిపారు. TS SPDCL / TS NPDCL లోని నాలుగు ఫోరమ్‌లలో గత సం॥ ఎన్ని కేసులు నమోదు చేశారు. ఫోరంలలో ఎన్ని పరిష్కరించారు?

12. CGRF లో తీర్పు వచ్చిన తరువాత అట్టి పని సరియైన సమయంలో జరగడం లేదు. తీర్పు అమలు జరిగే ఏర్పాట్లు చేయాలి. అమలు చేయకుంటే Discom స్థాయిలో వారిపై చర్యలు తీసుకోవాలి. దీనిని ఒక ఉన్నతాధికారికి అప్పగించి, ఎప్పటికప్పుడు పనులు చేయించాలి.

13. Toll Free No. కు ఫోన్ చేస్తే A.E. గారికి, A.D.E. గారికి తెలిపారా? అని అడిగి, వారికి చెప్పండి అని చెబుతున్నారు. ఫోన్ రాగానే ఫిర్యాదు (Complaint) వ్రాసుకొని, Complaint నెంబర్ వినియోగదారునికి ఇవ్వాలి. Toll Free No. లు అయిన 100కు, 108కు గానీ ఫోన్ చేస్తే రెస్పాన్స్ ఎలా ఉంటుందో అలాగే ఉండాలి. Toll Free No. ల ద్వారా Circle wise ఎన్ని ఫిర్యాదులు స్వీకరించారు? ఎన్ని పరిష్కరించారు? SOP ప్రకారంగా విద్యుత్ అంతరాయాన్ని (DTR Failures) ఇతర సేవలు సంబంధించి SOP సమయంలో పరిష్కారం చేయకుంటే డిస్కమ్ స్థాయిలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి? Toll Free No. అజమాయిషీ

పేజీ తరువాయి 3....

చేసే అధికారుల ఫోన్ నెంబర్‌లు ఇవ్వగలరు. అన్ని విద్యుత్ (A.E., A.D.E., D.E., S.E., Bill Collection Centre మరియు సిటిజన్ సెంటర్‌లలో) CGRF అడ్రస్‌లు టోల్ ఫ్రీ నెంబర్‌లను వ్రాయించి, వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలి. డిస్కమ్ ప్రాంతంలోని అన్ని బిల్ కలెక్షన్ సెంటర్‌లలో ఏ ప్రాంతపు బిల్లులనైనా తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలి.

14. H.T. Category లో కాలనీలు, పంచాయితీలు, వాటికి సంబంధించిన క్యాటగిరీకి ఇంతకు ముందు రూ.లు 6.30పై.గా ఉండేది. దానిని పెంచడానికి ప్రపోజల్‌గా A.R.R. లో ప్రతిపాదించారు. అట్టి విభాగంలోనే గేటెడ్ కమ్యూనిటీకి సంబంధించినవి కూడా అందులోనే ఉన్నాయి. గేటెడ్ కమ్యూనిటీ కాని గృహాలు, అపార్ట్‌మెంట్‌లలోని ఫ్లాట్లు / మధ్య తరగతి గృహాలకు 300 యూనిట్స్ దాటితే అత్యధిక టారిఫ్ వర్తిస్తుంది. కానీ కోట్లాది రూ.లు విలువైన విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న కోట్లాది విలువైన ఫ్లాట్లలో నివసించే వారికి H.T.-6 క్యాటగిరీలో ఉన్న కారణంగా తక్కువ టారీఫ్ ఉన్నది. అదే ఐక్యత లేని ఎవరి (రాజకీయ / వివిధ ప్రజా సంఘాలు) ఆదరణ లేని (నోరులేని) మధ్యతరగతి వర్గాలు మాత్రమే ఎక్కువ టారిఫ్ చెల్లించాల్సి వస్తుంది. చిన్న వ్యాపారాలు గ్రామాల్లో ఇంటిలోనే వ్యాపారం చేసుకునే వర్గాల వారికి కూడా LT-II Category లో యూనిట్‌కు 8 రూ.ల నుండి 11 రూ.లు చెల్లించాల్సి వస్తుంది. అదే గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న వ్యాపార సంస్థలు అని, సర్వీస్ సెంటర్‌లు, సూపర్ మార్కెట్‌లు మొదలగునవి తక్కువ టారీఫ్ చెల్లిస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ అనేది గతంలో దాదాపు లేదు. కొన్ని సం॥ల నుండి కొంతమేర ప్రారంభం అయి ఇటీవల కాలంలో వినియోగం చాలా పెరుగుతుంది. కావున వారికి వేరే క్యాటగిరీ (సింగరేణి కాలరీస్ – ఇతర ఇండస్ట్రియల్ కార్మికుల కాలరీలు లాగా కాకుండా) అమలు చేయాలి. చెల్లించే స్తోమత ఉన్న వారి నుండి సరియైన ధర నిర్ణయించి డిస్కమ్‌లను బలోపేతం చేయవలసిందిగా గౌరవ కమిషనర్ వారిని కోరుతున్నాం. ఆరంతస్తుల భవనాల విద్యుత్ వినియోగం కన్నా, బహుళ అంతస్తుల భవనాల వారు దాదాపు 6 నుండి 10 రెట్లు ఎక్కువ విద్యుత్‌ను వినియోగించి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారు.

15. పర్యావరణం కారణంగా థర్మల్ విద్యుత్ 2023 వరకు కొంత మేరకు తగ్గించుకోవాల్సి ఉంది. దాని కొరకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ప్రత్యేకంగా సోలార్ మన రాష్ట్రంలో 325 రోజులు అందుబాటులో ఉంటుంది. సోలార్ పైన గతంలో ఎస్.పి.డి.సి.ఎల్. చాలా అభివృద్ధి సాధించి అవార్డులు కూడా పొందారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని, సంప్రదాయేతర (Revnewable) ఇంధనాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహమివ్వాల్సి ఉంది. దేశ వ్యాప్తంగా గ్రిడ్ సౌకర్యం మెరుగు పడిన, పడుచున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని దేశంలో ఎక్కడ తక్కువ ధరలకు లభ్యమవుతుందో అక్కడ కొనుగోలు చేయాలి.

16. బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌ల సరసన ఎయిర్‌పోర్ట్‌ను చేర్చారు. బస్‌స్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లో టీలు, తినుబండారాలు, ఇతర వస్తువులు రేట్లు మరియు స్టేషన్ సర్వీస్ చార్జీలు అతి స్వల్పం. ఎయిర్‌పోర్ట్‌లో టీ రూ. 200/- పైగా ఉంటుంది. అలా అన్నింటికీ ఎక్కువ ధరలే వసూలు చేస్తుంటారు. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ కొరకు ప్రతీ ఎయిర్‌టికెట్ పైన కొంత చార్జి ఉంటుంది. ఎయిర్‌పోర్ట్‌లో పలు విదేశీ మద్యం షాప్‌లు, నగల షాప్‌లు, ఇతర దేశ, విదేశీ బ్రాండ్ల వస్తువులు అత్యధిక ధరలకు అమ్ముడయ్యే వస్తువులు ఉంటాయి. అడ్వర్‌టైజింగ్ హోర్డింగులు రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేసినా యూనిట్‌కు 13 రూ.లు చెల్లించాలి. కానీ ఎయిర్‌పోర్ట్‌లో హోర్డింగులకు, వ్యాపార స్థలాలకు, షాప్‌లకు, స్టార్ హోటల్స్‌కు వాటికి సంబంధించిన క్యాటగిరీల క్రిందనే,

పేజీ తరువాయి 4....

ఎయిర్‌పోర్ట్ బయట టారీఫ్ ఎలా ఉందో, వీటికి కూడా టారీఫ్‌ను అలాగే నిర్ణయించాలి. ఏవియేషన్‌కు సంబంధించి సాంకేతిక మరియు ప్రయాణీకులు వేచి ఉండే గదులకు కూడా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌ల టారీఫ్ కాకుండా, కమర్షియల్ టారీఫ్‌ను వర్తింపజేయాలి.

గతంలో మేము అడిగిన ప్రశ్నకు గౌరవ E.R.C. వారు వాస్తవ వినియోగాన్ని విభజించాలి అని ఆర్డరు జారీ చేశారు. దాని ప్రకారంగా ప్రస్తుతం రాజీవ్‌గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ (GMR) పరిధిలో ఉంటే మొత్తం రైతులు వద్ద సేకరించిన 5400 ఎకరాలలో ఎన్ని సర్వీసులు ఉన్నాయి? అవి ఏ క్యాటగిరి క్రింద ఉన్నాయి? వాటి వినియోగం ఎంత? వాటి టారిఫ్ మరియు స్థిర చార్జీలు (Fixed) ఎంత తెలియజేయగలరని Discomలను కోరతూ గౌరవ కమిషన్ వారిని వాస్తవ వినియోగాన్ని మరియు వాటి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని టారిఫ్ నిర్ణయించి అమలు చేయించి, డిస్కమ్‌ల ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయాలని విన్నవించుకుంటున్నాం.

17. ఇటీవల క్షేత్రస్థాయిలో పనిచేసే తాత్కాలిక చిన్న ఉద్యోగులందరినీ పర్మనెంట్ చేయడం జరిగింది. వారి సర్వీసు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని తగు విధంగా వారి వేతనాలను పెంచాలి.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పి.ఆర్.సి. ప్రతి 10 సం॥లకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 సం॥లకు ఒకసారి అమలు చేస్తారు. కానీ అత్యధిక వేతనాలు ఉన్న డిస్కమ్, ట్రాన్స్‌కో, జెన్‌కో ఉద్యోగస్తులకు మాత్రం 4 సం॥లకు ఒకసారి పి.ఆర్.సి. అమలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లాగా పి.ఆర్.సి.ని 5 సం॥లకు ఒకసారి అమలుచేసి, వినియోగదారులపై భారం పెరగకుండా చూడాలని గౌరవ కమిషన్ వారిని కోరుచున్నాము.

18. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మరియు స్టేట్ విజిలెన్స్ కమిషన్‌కు సంబంధించిన చట్టాలు / నిబంధనలను అనుసరించి విజిలెన్స్‌ను ఏర్పాటుచేసి, వినియోగదారుల పైనే గాకుండా డిస్కమ్, ట్రాన్స్‌కో, జెన్‌కోల అంతర్గత అవకతవకలపై కూడా నిఘా ఉంచాలి. ప్రస్తుతం సి.వి.సి. నిబంధనలకు విరుద్ధంగా కంపెనీలోని ఉన్నతాధికారులే విజిలెన్స్‌కు ఆధిపత్యం వహిస్తున్నారు. దీనిని చట్టబద్ధంగా చేయగలరని గౌరవ కమిషన్ వారికి విన్నవించు కుంటున్నాం.

గౌరవ కమిషన్ వారికి మా సూచనలు, సలహాలను సహృదయంతో పరిశీలించి, మా సమస్యలను పరిష్కరించగలరని విన్నవించుకొంటున్నాం.

భవదీయ [signature]

D. రాము · D. RAMU
D. No: 2-1-174/175;
FLAT No: G 2
RAJPUTH RESIDENCY
NALLAKUNTA
HYD
PIN: 500044
Mob: 9441901736.

దీని ప్రతి :

సెక్రెటరీ, **TS ERC**, గారి ద్వారా
గౌరవ కమిషన్‌కు నమస్కరిస్తూ, సమర్పించడమైనది.